కళ్యాణలక్ష్మితో పేదింట్లో వెలుగులు

-కల్వకుర్తి ఎమ్మెల్యే గుర్కా జైపాల్‌యాదవ్

ఆమనగల్లులో చెక్కులను పంపిణి చేస్తున్న ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

ఆమనగల్లు, జనవరి09, ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర సర్కారు అమలు చేస్తున్న కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ పథకాలు దేశవ్యాప్తంగా ఖ్యాతి గడించాయని కల్వకుర్తి ఎమ్మెల్యే గుర్కా జైపాల్‌యాదవ్ కొనియాడారు. ప్రత్యేక రాష్ట్రంలో కళ్యాణ లక్ష్మి, షాదిముబారక్‌ల నజరానాను లక్షకు పెంచి ముఖ్యమంత్రి కెసిఆర్ పేదింటి వధువు ఇంట్లో కళ్యాణకాంతులు వెలిగేలా చూస్తున్నారని ఆయన అన్నారు. దేశంలోని ఏరాష్ట్రంలో కూడా తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న వివాహ కానుక నజరానాను అందివ్వడంలేదని ఆయన వివరించారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సాహసోపేతమైన అనేక పథకాలు నేడు దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని కొనియాడారు. సోమవారం ఆమనగల్లు పట్టణంలోని రైతు వేదిక భవనంలో ఏర్పాటు చేసిన కళ్యాణలక్ష్మి పథకం చెక్కుల పంపిణిలో కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై చైర్మన్ రాంపాల్‌నాయక్, వైస్ చైర్మన్ భీమనపల్లి దుర్గయ్యలతో కలిసి కళ్యాణలక్ష్మి చెక్కులను లబ్దిదారులకు పంపిణి చేశారు. మున్సిపాలటీకి చెందిన 26మందికి కళ్యాణలక్ష్మి మంజూరయ్యాయి. కాగా తహశీల్దార్ అధ్యక్షతన పంపిణి కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. పంపిణిలో మార్కెట్ కమిటీ చైర్మన్ నాలాపురం శ్రీనివాస్‌రెడ్డి, వైస్ చైర్మన్ తోట గిరియాదవ్, కౌన్సిలర్లు చెక్కాల లక్ష్మణ్, చెన్నకేశవులు, తల్లోజు విజయ్‌కృష్ణ, కమటం రాధవెంకటయ్య, సోన జయరాం, రైతుబంధు సమన్వయ సమితి మండల కన్వినర్ నిట్టనారాయణతోపాటు బిఆర్ఎస్ పార్టీ మున్సిపాలిటీ కన్వినర్ పత్యనాయక్, నాయకులు రమేశ్‌నాయక్, సురమళ్ళ సుభాష్, నిరంజన్‌గౌడ్, పూసలి భాస్కర్, సయ్యద్ ఖలీల్, దేరంగుల వెంకటేశ్, గుత్తి బాలస్వామి, ఎనుముల రమేశ్, వస్పుల రంజిత్, జంతుక కిరణ్, పూసలి పరమేశ్, పురుషోత్తం, మల్లేశ్‌నాయక్ తదితరులు ఉన్నారు.

అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలి

-జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ

కొడంగల్,జనవరి 9ప్రభాతవార్త

కొడంగల్ మున్సిపల్ పరిధిలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు.సోమవారం కొడంగల్ మున్సిపల్ పరిధిలో పర్యటించి అభివృద్ధి పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా పురపాలక పరిధిలోని నర్సరీలు,ట్రీ పార్కులు,వెజ్ నాన్‌వెజ్ మార్కెట్,నూతన మున్సిపల్ కార్యాలయ నిర్మాణ పనులు,నూతన గ్రంధాలయ కార్యాలయ పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు పూర్తికాని,పెండింగ్‌లో ఉన్న పనులను నాణ్యతా ప్రమాణాలతో త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. కాగా కొడంగల్ పర్యటనకు మొదటిసారి వచ్చిన అదనపు కలెక్టర్ రాహుల్ శర్మకకు మున్సిపల్ చెర్మేన్ జగదీశ్వర్‌రెడ్డి,వైస్‌చెర్మేన్ ఉషారాజేందర్,మున్సిపల్ కమీషనర్ ప్రవీణ్‌కుమార్‌రెడ్డి,సివిల్ సప్లై అధికారి,కొడంగల్ మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్ విమల తదితరులు ఘన స్వాగతం పలికారు.కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ మధుసుదన్‌యాదవ్‌లతో పాటు మున్సిపల్ కారాయలయ సిబ్బంది తదితరులున్నారు.

కొడంగల్ మున్సిపల్ పరిధిలో అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న జిల్లా అదనపు కలెక్టర్

రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

వార్త

ఎస్‌టీ కార్పొరేషన్ ఇంటర్వ్యూలు

జిల్లెడు చౌదరిగూడ, జనవరి 09,(ప్రభాతవార్త): జిల్లెడు చౌదరిగూడ మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన ఎస్‌టీ కార్పోరేషన్ ఇంటర్వ్యూలు సోమవారం నిర్వహించారు. మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో 2021, 22 సంవత్సరంలో ధరకాస్తు చేసుకున్న లబ్దిదారులకు ఇంటర్వ్యూలు నిర్వహించినట్లు ఎంపిడిఓ మహెష్‌బాబు తెలిపారు. ఇంటర్వ్యూలలో మొత్త 60మంది పాల్గొన్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్‌బిఐ మెనేజర్ హెమలత, ఎపిఎం రామస్వామి పాల్గొన్నారు.

లబ్ధిదారులతో ఇంటర్వ్యూ తీసుకుంటున్న అధికారులు

కలెక్టరేట్ ఎదుట ఉద్యోగుల ఆందోళన

-పంచాయతీ కార్యదర్శిపై జరిగిన దాడిని ఖండిస్తూ నల్ల బ్యాడ్జీలతో నిరసనలు

-జిల్లా టిఎన్‌జిఓస్,పంచాయతీ కార్యదర్శుల సంఘం ఆధ్వర్యంలో ఆందోళన

- గ్రామపంచాయతీల్లో విధులను బహిష్కరించిన ఉద్యోగులు

-జిల్లా అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం..విచారణకు చర్యలు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి జనవరి 9, ప్రభాతవార్త

రావల్‌కోల్ గ్రామ పంచాయతీ కార్యదర్శి సతీష్‌పై జరిగిన దాడిని ఖండిస్తూ మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ ముందు టిఎన్‌జిఓస్ నాయకులు, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది, ఉద్యోగులు ఆందోళన వ్యక్తం చేసి నిరసనలు తెలియజేశారు. సోమవారం మేడ్చల్ జిల్లాలోని వివిధ గ్రామపంచాయతీల కార్యదర్శులు, బిల్‌కలెక్టర్లు, ఆపరేటర్లు, సిబ్బంది, ఉద్యోగులు విధులను బహిష్కరించి జిల్లా కలెక్టర్ కార్యాలయంకు విచ్చేసి ఆ పంచాయతీ కార్యదర్శికి మద్దతుగా ఆందోళన వ్యక్తం చేసి నల్ల బ్యార్జీలు ధరించి నిరసనలు తెలియజేశారు. పలువురు ఎంపిడిఓలు, ఎంపిఓలు కూడ పాల్గొని పంచాయతీ కార్యదర్శుల నిరసనకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగ పాల్గొన్న మేడ్చల్ జిల్లా టిఎన్‌జిఓస్ అధ్యక్షులు బి.రవిప్రకాశ్ మాట్లాడుతూ విధి నిర్వాహణలో ఉన్న మేడ్చల్ మండలం రావల్‌కోల్ పంచాయతీ కార్యదర్శి సతీష్‌పై శనివారం గుర్తు తెలియని దుండగులు దాడి చేసి తీవ్రంగ గాయపర్చటానికి తీవ్రంగ ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. దొంగచాటుగ వచ్చి కార్యదర్శిపై దాడి చేసి గాయాలపాలు చేశారని ఆ దుండగులను గుర్తించి వెంటనే పోలీసులు విచారణ జరిపి చట్టరీత్య చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఉద్యోగులకు ప్రజలే భద్రత కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజలకు సేవలు అందించటానికి పాలన పరంగ విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులపై దాడులు చేయటం అమానుషమైందని దీన్ని ఉద్యోగులు అందరు కూడ ఖండించటం జరుగుతుందన్నారు. జిల్లాలో పనిచేస్తున్న ఉద్యోగులపై దాడులు చేసినా, వేధింపులకు దిగినా పరిణామాలు తీవ్రంగ ఉంటాయని టిఎన్‌జిఓస్ అధ్యక్షులు రవిప్రకాశ్ హెచ్చరించారు. ఈ విషయంలో జిల్లా స్థాయి ఉద్యోగులు కూడ స్పందించాలని, ఆ పంచాయతీ కార్యదర్శి సతీష్‌కు న్యాయం చేయాలని, ఇతరు ఉద్యోగులకు, పంచాయతీ కార్యదర్శులకు భద్రత పట్ల భరోసా కల్పించాలని ఆయన స్పష్టం చేశారు. ఉద్యోగులు అంత ఐక్యతగ ఉండాలని దుండగులను గుర్తించి చర్యలు తీసుకునే వరకు కార్యచరణలు ఉంటాయన్నారు. అటెండర్ స్థాయి నుంచి జిల్లా కలెక్టర్ వరకు కూడ ఎవరికి జరిగినా ఉద్యోగులు అంత అండగ ఉంటూ స్పందించటం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. పంచాయతీ కార్యదర్శులు కొందరు మహిళలు ఉన్నారని, వారు విధి నిర్వాహణలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు రాత్రి వరకు ఉండే పరిస్థితులు రావటం వల్ల అనేక సమస్యలు ఏర్పడుతున్నందున ఈ విషయంలో జిల్లా అధికారులు న్యాయం చేయాలని విధులు ఉత్సాహంగ నిర్వహించేలా పరిశీలించాలని ఆయన సూచించారు. జిల్లా పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్షులు కె.భాస్కర్ మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శిపై భౌతికదాడులకు దిగటం దారుణమని, దీన్ని ఉద్యోగులంత ఖండించటం జరుగుతుందని అన్నారు. పంచాయతీ కార్యదర్శి సతీష్‌కు ఉద్యోగులంత అండగ ఉంటామని న్యాయం చేయాలని, నిందితులను పట్టుకుని చట్టరీత్య చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

జిల్లాలో పంచాయతీ కార్యదర్శిపై దాడిని ఖండిస్తూ మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ వద్ద టిఎన్‌జిఓస్ నాయకులు, పంచాయతీ కార్యదర్శులు,సిబ్బంది,ఉద్యోగులు నిరసనలు తెలిపిన దృశ్యం,మాట్లాడుతున్న జిల్లా టిఎన్‌జిఓస్ అధ్యక్షులు బి.రవిప్రకాశ్,పాల్గొన్న తదితరులు

కలెక్టరేట్ వద్ద నిరసనలు తెలుపుతున్న వారి వద్దకు వచ్చి వినతిపత్రం స్వీకరించి మాట్లాడుతున్న జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ ఆగస్త్య,పాల్గొన్న జడ్పీసిఇఓ,డిపిఓ, ఎంపిడిఓలు, ఎంపిఓలు, తదితరులు

..పంచాయతీ కార్యదర్శిపై జరిగిన దాడిపై విచారణ

..తగు చర్యలు..జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ ఆగస్త్య

కలెక్టరేట్ ముందు నిరసన తెలుపుతున్న వారి వద్దకు మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ ఆగస్త్య విచ్చేసి వినతిపత్రం స్వీకరించారు. పంచాయతీ కార్యదర్శి సతీష్‌పై జరిగిన దాడిని ఖండిస్తున్నట్లు, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండ విషయంపై తగు చర్యలు తీసుకుంటామని, దాడికిగురైన పంచాయతీ కార్యదర్శి సతీష్ హాస్పిటల్ ఖర్చులను ప్రభుత్వం భరిస్తుందని ఆయన తెలిపారు. పంచాయతీ కార్యదర్శి వద్దకు వెళ్లి పరామర్శించటం జరుగుతుందని, ఇలాంటి సంఘటనలు చోటుచేసుకోవటం దారుణమని అన్నారు. దాడులకు పాల్పడిన వారిపై చట్టరీత్య చర్యలు తప్పవని ఆయన స్పష్టం చేశారు. దీనిలో జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ ఆగస్త్యతో పాటు జడ్పీసిఇఓ దేవసహాయం, డిపిఓ రమణమూర్తి, ఎంపిడిఓలు పద్మావతి, రమాదేవిలు, మరి కొందరు కూడ పాల్గొని మద్దతు పలికారు. కలెక్టరేట్ వద్ద జరిగిన నిరసన కార్యక్రమంలో టిఎన్‌జిఓస్ కేంద్ర సంఘం సభ్యులు పి.ఈశ్వర్, కలెక్టరేట్ యూనిట్ ప్రసిడెంట్ జేమ్స్‌దాస్, ఘట్‌కేసర్ యూనిట్ ప్రసిడెంట్ ఈఎస్ఎస్ గిరికాంత్, జిల్లా పంచాయతీ కార్యదర్శి అధ్యక్షులు కె.భాస్కర్, కార్యదర్శి డి.వేణుగోపాల్‌రెడ్డి, కోశాధికారి టి.వేణుగోపాల్, శశికుమార్, వెంకటరమణరెడ్డి, రవీందర్‌రెడ్డి,శోభారాణి, దేవేందర్‌రావు, పలువురు జిల్లాపంచాయతీ కార్యదర్శులు,బిల్‌కలెక్టర్లు, ఆపరేటర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అంతా మ్యానేజ్..?

-రియల్టర్లకు వత్తాసు పలుకుతున్న అధికారులు

-అక్రమార్కలతో పంచాయతీ సిబ్బంది కుమ్మక్కా..?

-వాగును పూడ్చి పనులు చేప్పటిన రియల్టర్లు

మాడ్గుల,జనవరి09,ప్రభాతవార్త:-

రంగారెడ్డి జిల్లాలో చివరి మండలం కావడం అధికారులు ఎవరు పటిచుకోరన్న ధైర్యంతో రియల్‌ఎస్టేట్ వ్యాపారులు రెచ్చిపోతున్నారు.నాగర్జునసాగర్ రోడ్డు సమీపంలో ఉండడంతో రియల్‌ఎస్టేట్ వ్యాపారులు కొంత పంటపొలను నాలకు మార్చి మిగులు భూమిని ఫాట్లు చేస్తున్నారు.మాడ్గుల మండలంలోని నర్సయపల్లి గ్రామాపంచాయితీ పరిదిలోని నూతనంగా ఏర్పడిన వెంచర్‌లో రియల్టర్ అక్రమాలకు పాటుబడాటు ఆరోపనలు వినిపిస్తున్నాయి. మాడ్గుల రెవిన్యూ శివారులో 188,189,190 సర్వే నెంబర్‌లోని సూమారు 20ఎకరాల్లో వెంచర్ పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయి.ఈ వెంచర్‌కు సంబందిచి14.07ఎకరాలకునాలా అనుమతులు తీసుకున్నారు.అనంతరం పంచాయితీ అనుమతితో డీటీసీపీ అనుమతులు కోసం దరఖాస్తు చేసుకోగా డీటీసీపీ నుండి ఎల్ఆర్ నెంబర్20113"।482।2022 వచ్చింది.కాగా ఈ వెంచర్ 188 సర్వే నెంబర్‌లో మోతే మధుకర్‌రెడ్డి అనే రైతు పట్టాదారుడికి చెందిన 1.01 గుంటల భూమిని తో పాటు 184అసైన్‌మెంట్ భూమిని, చెరువులోకి వచ్చే వాగునుపూడ్చివేసి కబ్జా చేసుకోవడంతో వెంచర్‌భూమి విస్తీర్ణం పెదిగిందని స్థానిక రైతులు ఆరోపిస్తున్నారు.ఈ వెంచర్ ప్రధాన ద్వారం మాడ్గుల-నాగర్జునసాగర్ రోడ్లు అనుకుని ఉండగా ప్రహరీ రోడుపై నిర్మించినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.అంతే కాకుండా గతంలో మిషన్ భగీరథ తాగునీటి పైపులైన్ వెంచర్ అంతరభూభాగం గండా వెళ్ళింది.అయితే వెంచర్ పనులు చేప్పటినప్పుడు పైపులైన్ ధ్వంసం అయింది.వెంచర్ నిర్వకులు నాసిరకం పైపుతోతాత్కాలిక మరమత్తులు చేపటటడంతో తాగునీటి సరఎరాలో అంతరాయం ఏర్పడిందని సర్పంచ్ శ్రీకాంత్ యాదవ్ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

వెంచర్‌లో నిర్మిస్తున్న పనులు

ఉన్నత అధికారుల దృష్టికి తీసురెళ్తాం : సర్పంచ్ శ్రీకాంత్‌యాదవ్

గ్రామపంచాయితీ పరిదిలో188,189,190 సర్వే నెంబర్లులో ఉన్న భూమిలో వెంయర్ పనులు జరుగుతున్నాయి.ఈ వెంచర్ యాజమాని మాగ్రామానికి చెందిన మోతె మధుకర్‌రెడ్డి భూమితోపాటు ప్రభుత్వ భూమి కబ్జా చేసినట్టు మా దృష్టికి వచ్చింది.కబ్జా విషయాన్ని ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్తాం.

నాడు యాక్సిడెంట్ అనుకున్నది నేడు మర్డర్‌గా మారింది

- పక్కా కథ, స్క్రీన్‌ప్లేతో హత్య చేసి రోడ్డు ప్రమాదంగా మార్చిన నిందితులు

- కేసును ఛేదించి ఔరా అనిపించిన షాద్‌నగర్ పోలీసులు

- విలేకరుల సమావేశంలో హత్యకు సంబంధించిన వివరాలు వెల్లడించిన శంషాబాద్ డీసీపీ జగదీశ్వర్‌రెడ్డి

షాద్‌నగర్, జనవరి 9, (ప్రభాతవార్త) :

ఒక నలుగురు వ్యక్తులు కలిసి ఒక పక్కా కథ... స్క్రీన్ ప్లేతో 2021 ఫిబ్రవరి 23న ఒక హత్య చేసి దానిని యాక్సిడెంట్‌గా చిత్రీకరించారు... కట్ చేస్తే ఆ నలుగురు వ్యక్తులు యాక్సిడెంట్‌గా మార్చిన హత్యకేసును షాద్‌నగర్ పోలీసులు ఎంతో చాకచక్యంగా చేదించి నేడు అది యాక్సిడెంట్ కాదు హత్య అని తగిన ఆధారాలతో నలుగురి నిందుతులను కటకటాలకు పంపించారు. ఇందులో మరో ట్రిస్ట్ ఏంటి అంటే ఆ హత్యకు స్కెచ్ వేసింది ఓ హెడ్‌కానిస్టేబుల కావడం ప్రధాన విశేషం... ఎవరు ఊహించని రీతిలో ఇన్సురెన్స్ డబ్బుల కోసం చేసిన ఈ హత్యను షాద్‌నగర్ పోలీసులు ఏసీపీ కుశాల్కర్ నేతృత్వంలో పట్టణ సీఐ నవీన్‌కుమార్, క్రైమ్ విభాగం ఎస్సై వెంకటేశ్వర్లు, మరో ఎస్సై రాంబాబు, తదితర కానిస్టేబుళ్లు హత్య కేసును చేదించి సోమవారం నలుగురు నిందితులను రిమాండ్‌కు తరలించారు. సోమవారం షాద్‌నగర్ పోలీస్‌స్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శంషాబాద్ డీసీపీ జగదీశ్వర్‌రెడ్డి కేసు వివరాలను మీడియాకు వెల్లడించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం....

జరిగిన కథ....

2021 ఫిబ్రవరి 23వ తేదిన ఫరూక్‌నగర్ మండలం మొగిలిగిద్ద గ్రామ శివారులో భిక్షపతి అనే వ్యక్తి రోడ్డు ప్రమాదానికి గురై మరణించాడు. అయితే అప్పట్లో 304 ఐపీసీ సెక్షన్ కింద షాద్‌నగర్ పోలీసులు కేసు నమోదు చేశారు. అనంతరం ఈ కేసు విషయంలో పోలీసులకు కొన్ని అనుమానాలు రావడంతో పోలీసులు ఈ యాక్సిడెంట్ కేసును పూర్తి విచారణ జరిపి కూపి లాగడం ప్రారంభించారు. దీంతో వారికి అసలు విషయం తెలిసి విస్తుపోయారు. గుంటురు జిల్లా నర్సంపేట మండలం గురజాలకు చెందిన భిక్షపతి అనే యువకుడు బోడ శ్రీకాంత్ వద్ద పనిచేసేవాడు. భిక్షపతికి తల్లిదండ్రులు, నా అనేవారు ఎవరూ లేకపోవడంతో నిందితుడు శ్రీకాంత్ వద్దే ఉంటూ వచ్చాడు. నిందితుడు శ్రీకాంత్ బోగస్ కంపెనీలను నడిపిస్తూ కొంత మంది యువకులను ఉద్యోగాలు ఇప్పిస్తానని నమ్మించి తన వద్దే పని చేయించుకుంటూ వారిపై బ్యాంకుల్లో క్రెడిట్ కార్డులు తీసి బ్యాంకులను మోసం చేస్తూ డబ్బులను వాడుకునే వాడు. ఈ క్రమంలో నిందితుడు శ్రీకాంత్ భిక్షపతి తన వద్దకు రాగానే అతని పేరుపై ఐసీఐసీఐ బ్యాంకులో 50 లక్షలకు ఇన్సూరెన్స్ పాలసీ తీయించి నామినీగా తనపేరునే పెట్టుకున్నాడు. అదేవిధంగా మేడిపల్లి ప్రాంతంలో ఓ ఇల్లు కొని దాన్ని కూడా భిక్షపతి పేరుపై ఉంచి గృహ రుణం కోసం రూ52లక్షల రూపాయలు భిక్షపతి పేరుపై శ్రీకాంత్ తీసుకున్నాడు. అనంతరం శ్రీకాంత్‌కు డబ్బులు అవసరం ఉండి ఇల్లు అమ్మకానికి పెట్టి భీక్షపతికి చెప్పాడంతో అతను ఒప్పుకోలేదు. దీంతో శ్రీకాంత్‌కు పాత పరిచయం ఉన్న మల్కాజజిగిరి ఎస్వోటీ పోలీస్ విభాగంలో పని చేస్తున్న హెడ్ కానిస్టేబుల్ మోతిలాల్ అనే వ్యక్తిని సంప్రదించి తన సమస్యలను అతనికి చెప్పుకోవడంతో ఆ ఎస్వోటీ కానిస్టేబుల్ మోతీలాల్ భిక్షపతిని అడ్డుతొలగించడానికి రూ.10లక్షల రూపాయలను నజరానా కావాలని శ్రీకాంత్‌ను అడిగారు. అందుకు శ్రీకాంత్ అంగీకరించి ఈ హత్యకు పథకం వేశారు. అందులో భాగంగా అప్పటికే శ్రీకాంత్ దగ్గర మరో ఇద్దరు పనిచేస్తుండటంతో వారికి కూడ చేరో 5లక్షలు ఇస్తానని చెప్పి వారిని సహితం ఈ హత్యకు వాడుకున్నాడు. దీంతో భిక్షపతి హత్యకు పక్కా పథకం వేసుకున్నారు....

పథకం అమలు తీరు : నిందితులు ఎస్వోటీ కానిస్టేబుల్ మోతిలాల్, శ్రీకాంత్‌లు భిక్షపతి అడ్డు తొలగించుకోవడానికి శ్రీకాంత్ వద్ద పనిచేస్తున్న మరో ఇద్దరు వ్యక్తులు సతీష్, సమ్మన్నలను కలుపుకొని పక్కా పథకం అమలు చేశారు. 2021 ఫిబ్రవరి 23న నలుగురు నిందితులు భిక్షపతితో కలిసి హైదరాబాద్ నుంచి ఫరూఖ్‌నగర్ మండలం మొగిలిగిద్ద గ్రామ సమీపానికి చేరుకొని అక్కడ మధ్యం తాగి భిక్షపతిని హాకి స్టిక్‌తో కొట్టి చంపారు. అనంతరం రోడ్డుపై పడేసి తమ ఫోర్డ్ ఎండీవర్ టీఎస్08 హెచ్ఎన్ 8368 వాహనంతో అతనిపైకి ఎక్కించి దారుణంగా చంపారు.

ఇన్సూరెన్స్ ద్వార పలు అనుమానాలు మొదలయ్యాయి....

మృతుడు భిక్షపతిని హత్య చేసిన అనంతరం అతనిపై ఉన్న రూ.50 లక్షల ఇన్సూరెన్స్ క్లయిమ్ చేసే సమయంలో కంపెనీకి పలు అనుమానాలు వచ్చాయి. భిక్షపతికి అమ్మనాన్న, బంధువులు లేకపోవడంతో అతనికి నామినీగా శ్రీకాంత్ ఏలా ఉంటాడని అనుమానం రావడంతో ఈ విషయమై పోలీసులకు తెలియజేశారు. అదేవిధంగా మేడిపల్లి ప్రాంతంలో కొన్న ఇల్లు కూడా ఇన్సూరెన్స్ చేయించిన విషయం పోలీసులకు తెలియడంతో అన్నిట్లోను నామినీగా శ్రీకాంత్ ఉండటంతో పోలీసులు అనుమానాలు మరింత బలపడ్డాయి. యాక్సిడెంట్‌గా కేసు నమోదు అయిన భిక్షపతి కేసులో పలు అనుమానాలు రావడంతో షాద్‌నగర్ ఏసీపీ కుశాల్కర్ నేతృత్వంలో పట్టణ సీఐ నవీన్‌కుమార్, ఎస్సైలు వెంకటేశ్వర్లు, రాంబాలు తదితర పోలీస్ సిబ్బంది ఒక బృం దంగా ఏర్పాడి కేసును పూర్తి సాక్ష్యాలను సేకరించి నిందితులను రిమాండ్‌కు తరలించారు.

కేసులో చాకచక్యం ప్రదర్శించిన పోలీసులను అభినందించిన డీసీపీ

ఓ హత్య చేసి యాక్సిడెంట్‌గా మార్చి పోలీసుల నుంచి తప్పించుకోవాలని చూసిన నిందితుల ఆట కట్టించి ఎంతో చాకచక్యం ప్రదర్శించిన సీఐ నవీన్ కుమార్, ఎస్సైలు వెంకటేశ్వర్లు, రాంబాబు, కానిస్టేబుల్ రవి, రమేష్, మోహన్ హోంగార్డు రఫీ తదితర సిబ్బందికి డీసీపీ చేతుల మీదుగా నగదు బహుమతులు అందజేసి ప్రత్యేకంగా అభినందించారు. కేసులో ఎంతో పరిణితి కనబరిచి నిందితులను కటకటాల పంపించడం అభినందనీయమని, తప్పు చేసిన వారు ఎంతటి వారైన చట్టం నుంచి తప్పుంచుకోలేరని ఈ సందర్భంగా డీసీపీ జగదీశ్వర్‌రెడ్డి అన్నారు.

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న శంషాబాద్ డీసీపీ జగదీశ్వర్‌రెడ్డి.

రిమాండ్‌కు తరలించిన నిందితులను మీడియాకు చూపిస్తున్న పోలీసులు

కంది సాగును జంటసాళ్ళ పద్ధతిలో సాగుచేయాలి

-ఏరువాక ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ ప్రవీన్

పెద్దేముల్, జనవరి 9, ప్రభాతవార్త: కంది సాగును జంటసాళ్ళ పద్ధతిలో సాగుచేయాలని ఏరువాక ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ ప్రవీన్ అన్నారు. సోమవారం ప్రొఫెసర్ జయశంకర్ స్టేట్ అగ్రికల్చర్ యూనివర్సిటి తాండూరు వారి ఆధ్వర్యంలో పెద్దేముల్ మండలంలోని రుద్రారం గ్రామంలో నారాయణ అనే రైతు కంది పొలంలో జంటసాళ్ళ పద్ధతిలో కందిసాగు, ఎత్తు మడులుపై క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్త యమున మాట్లాడుతూ ఎత్తు మడులను పాటించి తెగుళ్ళ నుంచి కందిపంటను రక్షించుకోవచ్చని అన్నారు. నూతనంగా విడుదల చేసిన కందిరకం టిడిఆర్‌జీ 59 తెలంగాణ కంది అని పిలువబడే కందిరకం క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి నసీరుద్దిన్, ఏఈఓలు బాలకోటేశ్వర్‌రావు, స్వాతి, వినయ్, శివ,రైతు ఉత్పత్తి దారుల సంఘం సీఈఓ అశోక్, ఆయా గ్రామాల రైతులు కిషన్‌రావు, రాములు, నాగులపల్లి, దుగ్గాపూర్, మంబాపూర్ రైతులు వారి అనుభవాలను, సందేహాలను శాస్త్రవేత్తల చర్చా గోష్టిలో అడిగి తెలుసుకున్నారు.

క్షేత్ర ప్రదర్శనలో పాల్గొన్న శాస్త్రవేత్తలు, అధికారులు, రైతులు

మున్సిపల్ అభివృద్ధికి పాలకవర్గం సమిష్టిగా కృషిచేయాలి

ఘట్‌కేసర్, జనవరి 9, ప్రభాతవార్త:

ఘట్‌కేసర్‌ను ఆదర్శపట్టణంగా తీర్చిదిద్దేందుకు సమిష్టిగా కృషి చేస్తున్నామని మున్సిపల్ చైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం సోమవారం చైర్పర్సన్ ముల్లి పావనియాదవ్ అధ్యక్షతన జరిగింది. ఈసందర్భంగా పట్టణంలో సమస్యలు, స్వచ్ఛసర్వేక్షణ్ నిధుల వినియోగంపై చర్చించారు. మున్సిపాలిటీకి స్వచ్ఛసర్వేక్షన్ ద్వారా మంజూరైన రూ.2 కోట్లతో శానిటేషన్ ఆటోలు, ట్రాక్టర్, ఎయిర్‌టెక్ మిషిన్ కోనుగోలు, డిఆర్‌సీసీ కేంద్రం అభివృద్ధి చేయాలని, సిబ్బందికి పిపివి కిట్స్, వేస్ట్ మేనేజ్‌మెంట్ కార్యక్రమం నిర్వహించాలని తీర్మాణం చేశారు. టిఎస్ఎస్‌పిడిసిఎల్‌కు కేటాయించిన రూ. 30 లక్షలతో అన్ని వార్డుల్లో విద్యుత్ సమస్యల పరిష్కారానికి మరమ్మత్తులు చేపట్టాలని నిర్ణయించారు. ఈనెల 18 నుంచి ప్రారంభం కానున్న కంటి వెలుగు కార్యక్రమం నిర్వహణపై పాలకవర్గం, అధికారులు చర్చించారు. ఈసందర్భంగా చైర్పర్సన్ పావని మాట్లాడుతూ మున్సిపల్ ప్రజలకు అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి చేయడానికి అధికారులు శ్రద్ధ వహించాలని సూచించారు. మంత్రులు కేటిఆర్, మల్లారెడ్డిల సహకారంతో ప్రజలకు మెరుగైన పరిపాలన అందించేందుకు చర్యలు చేపడుతున్నామని ఆమె పేర్కొన్నారు. ఈసమావేశంలో కమీషనర్ పి.వేమనరెడ్డి, వైస్‌చైర్మన్ పలుగుల మాధవరెడ్డి, నారపల్లి వైద్యాధికారిణి శోభారాణి, కౌన్సిలర్లు చందుపట్ల వెంకట్‌రెడ్డి, కొమ్మగోని రమాదేవి, బొక్క సంగీత, బండారి అంజనేయులు, కొమ్మిడి అనురాధ, నస్రీన్‌సుల్తానా, చిల్కూరి హేమలత, బర్ల శశికళ, కడుపొల్ల మల్లేశ్, మేకల పద్మారావు, షేక్ జహంగీర్, బత్తుల నరేశ్‌యాదవ్, బేతాల నర్సింగ్‌రావు, కుతాడి రవీందర్, కోఆప్షన్ సభ్యులు బొక్క సురేందర్‌రెడ్డి, ఎస్‌కె. శౌకత్ మియా, బొట్టు అరుణ, పల్లె అరుణ, మేనేజర్ మర్రి అంజిరెడ్డి, ఏఈ నరేశ్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో మాటా ్లడుతున్న చైర్పర్సన్

నీటి గుంతలో పడి వ్యక్తి మృతి

పరిగి జనవరి9,ప్రభాతవార్త : పరిగి మండలం మల్లెమోని గూడలో నీటి గుంటలో పడిన వ్యక్తి ప్రాణాలు కాపాడటానికి వెళ్లి గుంటలోనే మునిగి పోయని సంఘటన పరిగి పోలీస్టు స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది.పరిగి ఎస్ఐ విట్టల్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం ...పరిగి మ

7వ వార్డులో ఘనంగా ముగ్గుల పోటీలు

రంగురంగులు ముగ్గులు వేసి సత్తాచాటుకున్న మహిళలు

నాగారం జనవరి9,ప్రభాతవార్త :
నేటి మహిళ మహానులు దీనిలో తీసిపోరని నాగారం మున్సిపల్ కౌన్సిలర్ గూడూరు సబిత ఆంజనేయులు గౌడ్ అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని 7వ.వార్డు శివ సాయి గార్డెన్స్‌లో స్థానిక కౌన్సిలర్ గూడూరు సబిత ఆంజనేయ గౌడ్ ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించారు.వార్డు పరిధిలోని వివిధ కాలనీ నుండి మహిళ సోదరిమణులు సుమారు 98 మంది ముగ్గుల పోటీలో పాల్గొన్నారు.అనంతరం మహిళలు రంగురంగుల రూపాలలో ముగ్గులు దిద్ది తమ సత్తాను చాటుకున్నారు.ఈ సందర్భంగా పోటిల్లో గెలుపొందిన మహిళలకు రిలయన్స్ జ్యువలరీ నిర్వాహకులు మొదటి,రెండవ, మూడవ, బహుమతులను స్థానిక కౌన్సిలర్ చేతుల మీదగా అందజేశారు.ముగ్గుల పోటిల్లో పాల్గొన్న మిగత 95 మంది మహిళా సోదరిమణుల ఉత్సాహానికి కౌన్సిలర్ గూడూరు సబిత ఆంజనేయులు గౌడ్ సొంత ఖర్చులతో బహుమతులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు పురుషోత్తం,7వ.వార్డు అధ్యక్షుడు గుండు మధు గౌడ్,నూనె శ్రీనివాస్ రావు,విజయ్ భాస్కర్,శ్రీనివాస్ రావు, ప్రసాద్,మహిళలు శైలజ,వాసవి,సుజాత,మాధవి, మనిషా,అరుణ, సువాసినీ, రజిని,జశ్విత,లలిత నిర్మల ,శ్రీదేవి,రేఖ ,కరుణ,పలు కాలనీ మహిళలు,మున్సిపల్ సిబ్బంది,పాల్గొన్నారు.

మున్సిపాలిటీ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తా : చైర్మన్ చంద్రారెడ్డి

నాగారం జనవరి9,ప్రభాతవార్త :
మున్సిపాలిటీ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి అన్నారు.నాగారం మున్సిపాలిటీ 20వ.వారునడ ఎంఎంఆర్ కాలనీలో మున్సిపల్ నిధుల నుండి 5లక్షల రూపాయలతో సోమవారం సాన్వి బ్లిస్ అపార్టుమెంట్ వద్ద భూగర్భ డ్రైనేజీ పనులకు చైర్మన్ చంద్రారెడ్డి భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ..అభివృద్ధి పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించకపోతే తగు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.కార్యక్రమంలో వైస్ చైర్మన్ మల్లేష్ యాదవ్,కమిషనర్ వాణి రెడ్డి,స్థానిక కౌన్సిలర్ అన్నంరాజు,సుమిత్ర సురేష్,వ్యవసాయ కమిటీ డైరెక్టర్ మదిరెడ్డి భూపాల్ రెడ్డి,సుధాకర్ కాలనీ వాసు లు,పాల్గొన్నారు.

గౌడ ఫ్రెండ్స్ అసోసియేషన్ క్యాలెండర్ ఆవిష్కరణ

నాగారం జనవరి9,ప్రభాతవార్త : గౌడ కులస్తులు ఐక్యతతో హక్కుల సాధనకు కృషి చేయాలని నాగారం మున్సిపల్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు జోన్న రామకృష్ణ గౌడ్ అన్నారు.నాగారం మున్సిపాలిటీ పరిధిలోని ఆదివారం గౌడ ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ ఘనంగా నిర్వహించారు.ఈ క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమానికి రామారం శ్రీహరి గౌడ్,సంపన బోల్ హరిగౌడ్,ఏడుకొండలు గౌడ్,వేణుగోపాల్ గౌడ్,ఈశ్వర్ ప్రసాద్ గౌడ్,ముఖ్యఅతిథిగా హాజరైనారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు జోన్న రామకృష్ణ గౌడ్,జనరల్ సెక్రెటరీ ఆంజనేయ వరప్రసాద్ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఉమాశంకర్ గౌడ్,కోశాధికారి రంగారావు, పరుచూరి వెంకటేష్ గౌడ్,నరసింహా గౌడ్,కొండల రావు,అసోసియేషన్ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగును విజయవంతం చేయాలి: చైర్మన్

పోచారం మున్సిపల్ కార్యాలయంలో కంటి వెలుగు 2 పై జరిగిన సమీక్షా సమావేశంలో పాల్గొని మాట్లాడుతున్న చైర్మన్ బి. కొండల్ రెడ్డి.

ఘట్‌కేసర్ రూరల్, జనవరి 9, ప్రభాతవార్త:
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాకత్మకంగా చేపట్టిన రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజాప్రతినిధులు, మున్సిపల్ అధికారులు, వైద్య సిబ్బందితో కలిసి విజయవంతం చేయాలని మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి అన్నారు. పోచారం మున్సిపల్ కార్యాలయం లో సోమవారం మున్సిపల్ చైర్మన్ అధ్యక్షతన కంటి వెలుగు 2 పై అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం చేపట్టిన కంటి వెలుగు కార్యాక్రమంలో వార్డుల వారిగా అవసరమైన వారిని తరలించి వారికి కంటి పరీక్షలు చేయించి మందులు, అద్దాలు అందించే విధంగా ప్రజాప్రతినిధులు కృషి చేయాలని కోరారు. అతి త్వరలో ప్రారంభం కానున్న కంటి వెలుగు 2 ఇప్పటి నుండే జనాల్లో విస్తృత ప్రచారం నిర్వహించి కంటి సమస్యలు ఉన్న వారిని గుర్తించి వైద్యసేవలు అందే ముందస్తు చర్యలు తీసుకోవాలని అన్నారు. చైర్మన్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో కమిషనర్ ఎ. సురేశ్, కౌన్సిలర్లు గొంగళ్ల సురేశ్, చింతల రాజశేఖర్, నర్రి ధనలక్ష్మి, సింగిరెడ్డి సాయిరెడ్డి, మెట్టు బాల్ రెడ్డి, బాలగోని వెంకటేశ్ గౌడ్, బెజ్జంకి హరిప్రసాద్, ఎస్. రవీందర్ గౌడ్, కో ఆప్షన్ సభ్యుడు ఎండీ. అక్రం అలీ, నాయకులు సామల బుచ్చిరెడ్డి, మోటుపల్లి శ్రీనివాస్, సుర్వీ శ్రీనివాస్ గౌడ్, అబ్బవతి నర్సింహ పాల్గొన్నారు.

సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

**మేడ్చల్, జనవరి 9. ప్రభాతవార్త ఃఃః

కమిషనర్ వాణిరెడ్డిని సన్మానించిన పాలకవర్గం

నాగారం జనవరి9,ప్రభాతవార్త :
స్వచ్ఛ సర్వేక్షన్ 2022లో భాగంగా గౌరవ పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి కెటిఆర్ చేతుల మీదుగా కమిషనర్ వాణిరెడ్డి జాతీయ స్థాయి ఓడిఎఫ్ ప్లస్ అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయంలో సోమవారం చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి,వైస్ చైర్మన్ బండారి మల్లేష్ యాదవ్,కౌన్సిలర్లు ,కో ఆప్షన్ సభ్యులు కమిషనర్ వాణిరెడ్డిని అభినందించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్ రామ్ రెడ్డి,ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ ప్రశాంత్ మున్సిపల్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్యాలయంలో సాధారణ సమావేశం

నాగారం జనవరి9,ప్రభాతవార్త :
ప్రజల సహకారంతోనే పట్టణం అభివృద్ధి జరుగుతుందని మున్సిపల్ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి అన్నారు.సోమవారం మున్సిపల్ కార్యాలయంలో సాధారణ సమావేశం చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి అధ్యక్షత వహించారు.ఈ సమావేశంలో భాగంగా వార్డుల వారీగా పలు అభివృద్ధి పనుల నిమిత్తం 61 లక్షలు,ముస్లి గ్రేవ్ యార్డ్ అభివృద్ధి కొరకు 11లక్షలు ,కంటి వెలుగు కార్యక్రమం నిర్వహణ కొరకు 2లక్షలు కేటాయించడం జరిగింది ఈ సందర్భంగా చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి మాట్లాడుతూ..ప్రజల సహకారంతో నాగారం పట్టణాన్ని మూడు సంవత్సర కాలంలో సుమారు 51 కోట్లతో నాగారం మరియు రాంపల్లి పట్టణాలను అభివృద్ధి చేసినట్లు నాగారం పట్టణ అభివృద్ధికి సహకరించిన కౌన్సిలర్స్కు మరియు పట్టణ ప్రజలకు దన్యవాదాలు తెలియజేశారు.రాబోయే రోజుల్లో కార్మిక ఉపాధి కల్పనా శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి సహకారంతో నాగారం పట్టణాన్ని అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు.ఈ సమావేశంలో కమిషనర్ వాణిరెడ్డి,వైస్ చైర్మన్ బండారి మల్లేష్ యాదవ్,కౌన్సిలర్స్ మరియు కో ఆప్షన్ సభ్యులు,పాల్గొన్నారు.

కంటి వెలుగును విజయవంతం చేద్దాం

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిపి అనితవిజయ్

ఆమనగల్లు, జనవరి09, ప్రభాతవార్త:
రాష్ట్ర ప్రభుత్వం జనవరి 18న రెండవ విడత కంటి వెలుగు పథకాన్ని పగడ్బంధీగా అమలు చేసి విజయవంతం చేయాలని ఆమనగల్లు ఎంపిపి అనితవిజయ్ అధికారులు, ప్రజాప్రతినిధులను కోరారు. 18ఏళ్ళు నిండిన ప్రతి ఒక్కరూ ఉచిత కంటి పరీక్షలు నిర్వహించుకోవాలని దృష్టి లోపాలు ఉంటే వెంటనే వారికి సలహాలు అందజేస్తారని ఆమె సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రవేశపెట్టి అమలు చేస్తున్న కంటి వెలుగు పథకాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. సోమవారం ఆమనగల్లు మండల పరిషత్ సమావేశపు హాలులో ఏర్పాటు చేసిన కంటి వెలుగు అవగాహన సదస్సులో ఆమె ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. అనంతరం ప్రభుత్వ లక్ష్యం, ఆశయానికనుగుణంగా కంటి వెలుగును ముందుకు తీసుకువెళ్ళాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపిడిఓ ఫారూక్ హుస్సేన్, ఎంపిఓ శ్రీలత, సర్పంచు అంబర్సింగ్, ఎంపిటీసిలు నిట్టమంగమ్మనారాయణ, వైద్య సిబ్బంది తిరుపతిరెడ్డి, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఉప్పల సహాయం

ఆమనగల్లు, జనవరి09, ప్రభాతవార్త:
ఆమనగల్లు మున్సిపాలిటీలోని బిసి కాలనీకి చెందిన హోలియోదాసరి మహంకాళి అనారోగ్యంతో కన్నుమూసారు. విషయం తెలుసుకున్న ఉప్పల ఛారిటబుల్ ట్రస్టు అభిమానులు నాగిళ్ళ జగన్, బూరుగుపల్లి మహేశ్, గంజి వెంకటేశ్లు బాధిత కుటుంబాన్ని పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఉప్పల ఛారిటుబుల్ ట్రస్టు చైర్మన్, తలకొండపల్లి జడ్పిటిసి ఉప్పల వెంకటేశ్ పంపిన రూ. 3వేలను బాధిత కుటుంబానికి అందజేశారు. కార్యక్రమంలో లక్ష్మినారాయణ, దాసు, గణేశ్ తదితరులు ఉన్నారు.

ఇండ్ల నిర్మాణానికి ఉప్పల ట్రస్ట్ సాయం

తలకొండపల్లి జనవరి9,ప్రభాతవార్త :
తలకొండపల్లి మండల వెల్జాల్ గ్రామపంచాయతీ పరిధిలోని ఇక్రాయపల్లి గ్రామంలో జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ తన ఉప్పల ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న 27 పూర్తి ఇండ్ల నిర్మాణంలో భాగంగా నిరుపేద కుటుంబానికి చెందిన రాసులపల్లి అంతయనయ ఇంటి స్లాబ్ కోసం ఇసుక,సిమెంట్,సికులు,కంకర ఇప్పించారు.ఈ సందర్భంగా ఆ నిరుపేద కుటుంబ సభ్యులు ఉప్పల వెంకటేష్కు దన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు వి.రాజు,గ్రామస్తులు,ఆర్.రాజు,ఎద్దుల వెంకటేష్,ఆర్.శంకరయ్య,ఆర్.శ్రీశైలం,తదితరులు పాల్గొన్నారు.

గట్టుఇప్పలపల్లిలో క్రికెట్ పోటీలు ప్రారంభం

తలకొండపల్లి జనవరి9,ప్రభాతవార్త :
తలకొండపల్లి మండల పరిధిలోని గట్టుఇప్పలపల్లి గ్రామంలో సోమవారం క్రికెట్ పోటీలు ప్రారంభించారు.కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గుజ్జల మహేష్ ఆధ్వర్యంలో నిర్వహించే జిల్లా స్థాయి క్రికెట్ పోటీలను వారు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...క్రీడల ద్వారా యువకులకు మానసిక ఉల్లాసం కలుగుతుందని సోదర భావం పెంపొందినందుకు క్రీడలు ఉపకరిస్తాయని ఆయన అన్నారు.గ్రామీణ ప్రాంత యువకులు తమ నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు క్రీడలు ఎంతో ఉపయోగపడతాయని ఆయన అన్నారు. అనంతరం క్రీడాకారులతో కలిసి క్రికెట్ పోటీలు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ జూలం జయమ్మ వెంకటయ్య,మోహన్ రెడ్డి,అంజయ్య గుప్తా,డేవిడ్ చంద్రశేఖర్ రెడ్డి,రేణు రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న నాయకులు

అహ్వా..ఇదెక్కడి న్యాయం

-బస్సులు నిలపరు..ఆటోలో ఎక్కనివ్వరు
-నందిగామలో ఆర్టిసి అధికారులను ప్రజాప్రతినిధులు నిలదీత

నందిగామ జనవరి9,ప్రభాతవార్త :
ఆర్టిసి బస్సులు నిలపరు...ఫ్యాసింజర్ ఆటోలా ఎక్కనివ్వరు ఇదేక్కడి న్యాయమని ఆర్టిసి అధికారులను ప్రజాప్రతినిధులు,గ్రామస్థులు నిలదీశారు.సోమవారం నందిగామ మండల కేంద్రం పాత జాతీయ రహదారిపై ఆర్టిసీ అధికారులతో కలిసి ఆర్టిసి అధికారులు వచ్చిపోయే ఫ్యాసింజర్ ఆటోలను నిలిపి ప్రయాణికులకు ఇబ్బందులు సృష్టించారు.ప్రయాణికులను ఫ్యాసింజర్ ఆటోలలో ఎక్కించుకుంటే జరిమానాలు విధించాల్సి వస్తుందని డ్రైవర్లను హెచ్చరించారు. రహదారిపై కాలినడకన వస్తున్న ప్రయాణికుల దుస్థితిని తెలుసుకున్న నందిగామ సర్పంచ్ జిల్లెల వెంకట్ రెడ్డి,ఎంపిటిసి కొమ్ము కృష్ణలు,ఆర్టిసి అధికారుల తీరుపై మండిపడ్డారు.మండల కేంద్రమైన ఉండి చుట్టు పది ఊర్లకు ముఖ్యకూడలిగా ఉన్న నందిగామల్లో ఎక్స్ప్రెస్ బస్సులు నిలపరని అరగంట, గంటకోసారి వచ్చే ఆర్డినరీ బస్సులు సైతం సమాయానుకూలంగా నడపకపోవడం చేతనే ఎదురూ చూస్తే ఓపిక లేక ప్రైవేట్ ఫ్యాసింజర్ ఆటోలను ఆశ్రయించాల్సి వస్తుందని అధికారులకు విన్నవించారు.సమయానుకూలంగా బస్సులను నడిపితే ఆటోలలో ఎవరూ ఎక్కరన్నారు.నందిగామలో ఎక్స్ప్రెస్ బస్సులు నిలపకపోవడం చేతనే హైదరాబాద్=శంషాబాద్ నుండి వచ్చే ప్రయాణికులు కొత్తూరులో దిగి విధులకు ఆలస్యమవుతుందని ఫ్యాసింజర్ ఆటోలో రావాల్సి వస్తుందన్నారు.షాద్నగర్ డిపో నుండి పది పదిహేను మంది ప్రయాణికులతో నందిగామ మీదుగా ఎక్స్ప్రెస్ బస్సులు వెళ్తున్న నందిగామలో మాత్రం నిలపరని ఇదెక్కడి న్యాయమని వారు ప్రశ్నించారు.స్పందించిన షాద్నగర్ డిపో అసిస్టేంట్ మేనేజర్ ఆనంద రావు ఈలాంటివి పునారావృత్యం కానివ్వమని నందిగామలో ఎక్స్ప్రెస్ బస్సులు నిలిపేలా చర్యలు తీసుకుంటామని బరోసా ఇచ్చారు.ప్రజాప్రతినిధుల వెంట గ్రామస్థులు,ప్రయాణికులు,షాద్నగర్ డిపో సీప్టీ అధికారి భూషన్,ఆర్టిఓ సిబ్బంది,తదితరులున్నారు.

నందిగామలో షాద్నగర్ డిపో అసిస్టేంట్ మేనేజర్తో మాట్లాడుతున్న సర్పంచ్ ,ఎంపిటిసిల దృశ్యం

కంటి వెలుగును జయప్రదం చేయాలి

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిడిఓ మహేష్బాబు

కార్యక్రమంలో మాట్లాడుతున్న వైస్ ఎంపీపీ

జిల్లెడు చౌదరిగూడ మండలంలో
జిల్లెడు చౌదరిగూడ, జనవరి 09,(ప్రభాతవార్త):
రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతీష్టత్మకంగ నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఎంపిడిఓ మహేష్బాబు అన్నారు. సోమవారం జిల్లెడు చౌదరిగూడ మండల కేంద్రం లోని ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిపి యాదమ్మ అధ్యక్షతన ప్రజా ప్రతినిధులు, అధికారులతో ప్రత్యే క సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ ఈ నెల 18వ తేది నుంచి మండలంలో కంటి వెలుగు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తమ గ్రామాలలో వైద్య అధికారులకు ప్రజాప్రతినిధులు, ప్రజలు సహకరించి ప్రజలకు వైద్యం చేయించాలని తెలిపారు. ఈ నెల 10 వ తేదిన ప్రతి గ్రామంలో కంటివెలుగు సమావేశం నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు ప్రతి రోజు 300మందికి కంటి వైద్య పరిక్షలు చేయనున్నట్లు ఆయన పెర్కొన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దారు విజయ్కుమార్, ఎంపిఓ విజయ్ కుమార్పాల్, ఎంపిహెచ్ఓ ప్రభులింగం, ఐసిడిఎస్ సుపర్వైజర్ విజయలక్ష్మీ, రేవతి, అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

కొందుర్గు మండలంలో
కొందుర్గు, జనవరి 9, (ప్రభాతవార్త) : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన రెండో దశ కంటి వెలుగు కార్యక్రమాలను సమన్వయంతో విజయవంతం చేద్దామని వైస్ ఎంపీపీ రాజేష్పటేల్ అన్నారు. సోమవారం మండల పరిషత్ సమావేశం హాల్లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... సర్పంచులు, ఎంపీటీసీలు సహకారం తీసుకొని పంచాయతీ కార్యదర్శులు ఆరోగ్య సిబ్బంది ఆశ కార్యకర్తలు సమన్వయంతో ప్రజలను కంటి వెలుగులో పాల్గొనేలా చూసి విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో ఎంపీడీఓ డాక్టర్ ఆంజనేయులు, ఎంపీఓ లాలయ్య, సర్పంచులు నర్సింహ్మారెడ్డి,శ్రీధర్రెడ్డి, బాలరాజు, నర్సింలు, పవిత్రాదేవిలతో పాటు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

బస్టాండ్ ఉన్నత పాఠశాలలో వసతులు కల్పించండి

-ఎమ్మెల్యేకు ఎన్ఎస్యుఐ వినతి

ఆమనగల్లు, జనవరి09, ప్రభాతవార్త:
ఆమనగల్లు బస్టాండ్ ఉన్నత పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు కల్వకుర్తి ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ తీసుకోవాలని ఎన్ఎస్యుఐ నాయకులు కోరారు. సోమవారం ఆమనగల్లు పట్టణంలో పర్యటించిన కల్వకుర్తి ఎమ్మెల్యే గుర్కా జైపాల్యాదవ్ను ఎన్ఎస్యుఐ నాయకులు కలుసుకుని బస్టాండ్ ఉన్నత పాఠశాల పరిస్థితులను వివరించారు. అనంతరం వారు వినతి పత్రం అందజేసి సమస్యలను పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. ఈసందర్భంగా ఎన్ఎస్యుఐ నాయకులు ఎండి ఫరీద్, జాజిమొగ్గల మహేశ్, బాల కృష్ణ, లక్ష్మణ్, శివ మాట్లాడుతూ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో వాష్ రూంలు లేకపోవడం విచారకరమన్నారు. విద్యార్థి విద్యార్థునులు కనీస అవసరాలు తీర్చుకోవడానికి నోచుకోకపోతే పాఠశాలకు ఎలా వస్తారని వారు ప్రశ్నించారు. పాఠశాలలో ఉపాధ్యాయులు, సిబ్బంది కొరత వేదిస్తుంటే పేద విద్యార్థులు ఎలా విద్యనభ్యసిస్తారని వారు ప్రశ్నించారు. విద్యారంగ అభివృద్ధికి ప్రభుత్వం వేల కోట్లు ఖర్చు చేస్తుందని ప్రకటనలు ఇస్తున్నారని మరి ప్రభుత్వ పాఠశాలలు ఇలా ఎందుకు ఉంటున్నాయని వారు ప్రశ్నించారు. స్థానిక ఎమ్మెల్యే గుర్కా జైపాల్యాదవ్ బస్టాండ్ ఉన్నత పాఠశాలలో నెలకొన్న సమస్యలపై దృష్టి సారించి వాటి పరిష్కార మార్గం వైపు పయనించాలని పేద విద్యార్థులకు అండగా నిలవాలని వారు కోరారు.



ఆమనగల్లులో ఎమ్మెల్యే గుర్కాకు వినతిపత్రం అందజేస్తున్న ఎన్ఎస్యుఐ నాయకులు

సిఎం సహాయనిధి పేదలకు వరం

తలకొండపల్లి జనవరి9,ప్రభాతవార్త : సిఎం సహాయనిధి పథకం నిరుపేదలకు వరంగా మారిందని బిఆర్ఎస్ సీనియర్ నాయకులు రెనురెడ్డి పేర్కొన్నారు. సోమవారం తలకొండపల్లి మండల పరిధిలోన్ని గట్టుఇప్పలపల్లి గ్రామానికి చెందిన కొండమోని లింగమ్మ,సాయిలుకు ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణ రెడ్డి సహకారంతఓ సిఎం సహాయనిధి నుండి మంజూరైన 21వేల రూపాయల చెక్కును బిఆర్ఎస్ సీనియర్ నాయకులు రెను రెడ్డి అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్ రెడ్డి,వార్డు మెంబర్ రాములు,రాజేందర్, పవన్,గురవయ్య, రాజశేఖర్, రాహుల్,పాల్గొన్నారు.

విద్యార్థులు స్వామి వివేకానందుని ఆదర్శంగా తీసుకోవాలి

-చేవెళ్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు సూచన

చేవెళ్లలోని వివేకానంద జూనియర్ కళాశాలలో క్రీడా పోటీలను విద్యార్థులకు కరచాలనం చేసి ప్రాంభించిన చేవెళ్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు

చేవెళ్ళ, జనవరి 9, ప్రభాతవార్త
విద్యార్థులు స్వామి వివేకానందను అదర్శంగా తీసుకును ముందుకు సాగాలని చేవెళ్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు సూచించారు. సోమవారం చేవెళ్ల మండల కేంద్రంలోని వివేకానంద జూనియర్ అండ్ డిగ్రీ కశాశాలలో స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని క్రీడా పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా చేవెళ్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ క్రీడాకారులు తమ నైపుణ్యతను ప్రతిభను జిల్లా స్థాయిలో కాకుండా రాష్ట్ర స్థాయిలో కనబడేవిదండా తలపడాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో దాగిఉన్న క్రీడాకారుల ప్రతిభను వెలితీయాలన్నారు. క్రీడలు మానసీక ఉల్లాసానికి శారీరంగా దృడండా ఉండటానికి ఎంతో గానో దోహదపడుతాయన్నారు.కళాశాలలో తరచు క్రీడలు నిర్వహించడంతో యువతలో ప్రతిభ భయటకు వస్తుందన్నారు.క్రీడలతో విద్యార్థులకు నాయకత్వ లక్షణాలు వస్తాయన్నారు. క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని, నేటి ఓటమి రేపటి విజయానికి నాందన్నారు. ఈ కార్యక్రమంలో కశాశాల ప్రిన్సిపాల్ జైపాల్రెడ్డి,డైరెక్టర్లు ఇంద్రాసేనారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మంగళపల్లిలో ఐక్యత సేవలు

ఆమనగల్లు, జనవరి09, ప్రభాతవార్త: ఆమనగల్లు మండలంలోని పలు గ్రామాలలో సోమవారం ఐక్యత ఫౌండేషన్ సేవలు కొనసాగాయి. మండల పరిధిలోని మంగళపల్లి గ్రామంలో గ్రామ యువత అభ్యర్థనకు గాను రెండు క్రికెట్ కిట్లను ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ సుంకిరెడ్డి వరప్రసాద్రెడ్డి అందజేశారు. ఐక్యత ఫౌండేషన్ సేవలను మంగళపల్లి యువత ప్రశంసించారు. అలాగే మండలంలోని పోలెపల్లి గ్రామంలో కాసోజు సరోజనమ్మ అనారోగ్యంతో కన్నుమూయగా వారి కుటుంబాన్ని ఫౌండేషన్ తరపున పరామర్శించి సుంకిరెడ్డి రాఘవేందర్రెడ్డి పంపిన రూ. 5వేల ఆర్థిక సహాయాన్ని బాధిత కుటుంబానికి అందజేశారు. కార్యక్రమంలో శ్రీనివాస్రెడ్డి, గన్నోజు సత్యం, కృష్ణయ్య, యాదయ్య, భాస్కర్, సత్యనారి, సురేష్, వరికుప్పల తిరుపతయ్య, గుద్దేటి వెంకటయ్య, నవీన్, దశరథం, ఒగ్గు శివ ఉన్నారు.

బిజెపి కార్యకర్తల జోలికి వస్తే ఖబడ్దార్

- నాగారం ఎన్టీఆర్ తండా బీజేపీ కార్యకర్తలపై దాడికి ఖండన
- మహేశ్వరం పీఎస్లో బీఆర్ఎస్ గుండాలు దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి : శ్రీరాములు అందెల

గాయపడిన కిషన్ నాయక్ను పరామర్శిస్తున్న బీజేపీ నాయకులు.

మహేశ్వరం, జనవరి 9, (ప్రభాతవార్త) :
బీఆర్ఎస్ గుండాలు కొంత మంది బీజేపీ కార్యకర్తలపై డైరెక్ట్గా పోలీస్స్టేషన్లోనే దాడలు చేస్తున్న కేసులు నమోదు చేయడం లేదని మండిపడ్డారు మహేశ్వరం నియోజకవర్గం బీజేపీ ఇంఛార్జీ అందెల శ్రీరాములు యాదవ్. సోమవారం శంషాబాద్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కిషన్ నాయక్ను పరామర్శించారు శ్రీరాములు. ఇటీవల మహేశ్వరం పోలీస్స్టేషన్లో కొందరు గులాబోళ్ల దాడిలో కిషన్ నాయక్ తీవ్రంగా గాయపడ్డారు. ఇటుకబట్టీల దందాలో నెలకొన్న వివాదాన్ని గ్రామ పెద్దలు సమక్షంలో పరిష్కారించుకోవాలని సూచించినా... ఇళ్లు సహా వాహనాలను ధ్వంసం చేయటం ఏంటని ప్రశ్నించారు. పాతబస్తీ పాలనను మంత్రి సబితమ్మ... మహేశ్వరం నియోజకవర్గంలో చేస్తే ప్రజలు తగిన బుద్ధి చేబుతారని హెచ్చరించారు అందెల శ్రీరాములు. బాధితులకు వత్తాసు పలకటం దారుణమన్నారు. దాడి చేసిన గుండాలపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని శ్రీరాములు యాదవ్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తుక్కుగూడ మున్సిపాలిటీ జీఎస్ కృష్ణగౌడ్, బంటు రమేష్ ముదిరాజ్, రవినాయక్, మహేశ్వరం మండలం బీజేవైఎం అధ్యక్షుడు శ్రవణ్ సహా పలువురు బీజేపీప నాయకులు పాల్గొన్నారు.

దీక్ష నియమాలు తప్పనిసరి

శివభక్తులతో మాట్లాడుతున్న గురుస్వామి భూపాలచారి

జిల్లెడు చౌదరిగూడ, జనవరి 09,(ప్రభాతవార్త):
శివ దీక్షకు పూనుకున్న భక్తులు తప్పని సరిగా నియమాలను పాటించాలని గురుస్వావమి కమ్మరి భూపాలచారి అన్నారు. సోమవారం మండల శివదీక్షలో భాగంగా భక్తులు మాళలు ధరించారు. ఈ సందర్భంగా గురుస్వామి భక్తులకు మాళధరణ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కొందుర్గు, జిల్లెడు చౌదరిగూడ మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన శివభక్తులు దాదాపు 900మంది మండల ధీక్షల కోసం మాళలు ధరించినట్లు ఆయన పెర్కొన్నారు. శివభక్తులు ప్రతి రోజు భక్తిశ్రద్ధలతో పూజలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో శివభక్తులు తదితరులు ఉన్నారు.

యువత క్రీడల పట్ల ఆసక్తి పెంపొందించుకోవాలి

క్రికెట్ కిట్ను అందజేస్తున్న సురమళ్ళ సుభాష్

ఆమనగల్లు, జనవరి09, ప్రభాతవార్త:
యువత క్రీడలలో రాణించి కీర్తి ప్రతిష్టతలను ఎగురవేయాలని మార్కెట్ కమిటీ డైరెక్టర్ సురమళ్ళ సుభాష్ అన్నారు. క్రీడలు దేహధారుఢ్యంతోపాటు శారీరక వ్యాయామాన్ని అందిస్తాయని ఆయన సూచించారు. గ్రామీణ ప్రాంతాలలో ప్రతిభ కల్గిన క్రీడాకారులు ఎందరో ఉన్నారని, వారిని ప్రోత్సహిస్తే తప్పకుండా రాణిస్తారని ఆయన అన్నారు. సోమవారం ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని నుచ్చుగుట్టతండా యువకులకు గోలి శ్రీనివాస్రెడ్డి సమకూర్చిన రూ. 15వేలు విలువ గల క్రికెట్ కిట్ను సుభాష్ జిఎస్ఆర్ యువసేన ప్రతినిధులు చంద్రశేఖర్రెడ్డితో కలిసి యువతకు అందజేశారు. క్రమశిక్షణతో సాధన చేసి తమలోని ప్రతిభను చాటుకోవాలని గోలి యువతకు సూచించారు. కార్యక్రమంలో వడ్డెమోని శివకుమార్, సుమన్నాయక్, చలిచీమల సతీష్, నాగిరెడ్డి, నరేందర్నాయక్, రాజునాయక్, కళ్యాణ్నాయక్, శ్రీకాంత్, శివ తదితరులు పాల్గొన్నారు.

సంకటోనిపల్లిలో డ్రైనేజీ పనుల పరిశీలన

పనులను పరిశీలిస్తున్న కౌన్సిలర్ కమటం రాధమ్మవెంకటయ్య, కమిషనర్ శ్యాంసుందర్లు

ఆమనగల్లు, జనవరి09, ప్రభాతవార్త:
ప్రభుత్వ అభివృద్ధి పనులలో నాణ్యత ప్రమాణాలను పాటిస్తేనే అవి ధీర్ఘకాలికంగా ప్రజలకు వినియోగపడుతాయని 8వవార్డు కౌన్సిలర్ కమటం రాధమ్మ వెంకటయ్యలు అన్నారు. అభివృద్ధి విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని, వార్డును అన్ని విధాల అభివృద్ధి చేసి ఆదర్శ వార్డుగా తీర్చుదిద్దుతామని ఆమె పేర్కొన్నారు. నియోజకవర్గ అభివృద్ధి నిధులు ఏసిడిపి ద్వారా మంజూరైన రూ. 10లక్షలతో నిర్మిస్తున్న అంతర్గత మురుగు కాల్వ నిర్మాణ పనులను సోమవారం కమీషనర్తో శ్యాంసుందర్తో కలిసి పరిశీలించారు. పనులు శరవేగంగా జరుగుతుండడంతో వారు సంతృప్తి వ్యక్తం చేశారు. పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని సూచించారు. అనంతరం వార్డులోని పలు వీధులలో పర్యటించి ఆయా ప్రాంతాలను పరిశీలించారు. కల్వకుర్తి ఎమ్మెల్యే గుర్కా జైపాల్యాదవ్ సహకారంతో వార్డు అభివృద్ధి ముందుకు తీసుకుపోతామని కౌన్సిలర్ కమటం రాధమ్మ వెంకటయ్యలు ఆశాభావం వ్యక్తం చేశారు. కౌన్సిలర్ వెంట ఖాదర్, జంగయ్య, ఆంజనేయులు, జగన్, కాలనీవాసులు తదితరులు ఉన్నారు.

సిఎం రిలీఫ్ ఫండ్తో పేదలకు వరం



మేకగూడలో బాధితురాలికి సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేస్తున్న ఎంపిటిసి,తదితరులు

నందిగామ జనవరి9,ప్రభాతవార్త :
ప్రైవేట్ ఆసుపత్రిలో వైద్య ఖర్చుల కోసం మంజూరవుతున్న సిఎం రిలీఫ్ ఫండ్తో పేదలకు ఎంతగానో ఊరట కలుగుతుందని మేకగూడ ఎంపిటిసి రమావత్ రాజు నాయక్ అన్నారు.సోమవారం నందిగామ మండలం మేకగూడ గ్రామానికి చెందిన బుద్దోలు అమృతమ్మకు రూ.50వేల చెక్కును డిసిసిబి డైరెక్టర్ మేకగూడ సింగిల్ విండో చైర్మన్ కంకంటి మంజులారెడ్డి,బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు నోముల పద్మారెడ్డితో కలిసి బాధితురాలికి అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..సిఎం సహాయనిధి డబ్బులతో పేదలకు ఖరిదైన వైద్యం అందుతుందని వారు కొనియాడారు.రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ అభివృద్ధిని సంక్షేమాన్ని రెండు కళ్ళతో ముందుకు తీసుకపోతున్న ముఖ్యమంనరతి కెసిఆర్కు షాద్నగర్ నియోజకవర్గం అభివృద్ధికి కృషి చేస్తున్న ఎమ్మెల్యే వై.అంజయ్య యాదవ్కు బాధిత కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్ యాదగిరి,వెంకటేష్ యాదవ్,మోహన్ ,తిరుపతి రెడ్డి,శ్శైలం,పాల్గొన్నారు.

నేడు ముగ్గుల పోటీలు

కొందుర్గు, జనవరి 9, (ప్రభాతవార్త) : తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో మంగళవారం స్వామి లక్ష్మీనర్సింహ్మా స్వామి దేవాలయం ఆవరణలో ఉదయం 11 గంటల నుంచి 1 వరకు ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు మండల జాగృతి అధ్యక్షురాలు కోమరబండ సునీత పంచాయతీ సభ్యులు మంజుల, సిరియాలు తెలిపారు. ముగ్గుల పోటీలకు వచ్చే వారు స్వంతంగా కలర్లు తెచ్చుకోవాలని విజేతకు బహుమతులతో పాటు పాల్గొన్న వారందరికి పారితోషక బహుమతులు అందజేస్తామని వారు తెలిపారు.

వాలీబాల్ పోటీలు విజయవంతం

కొందుర్గు, జనవరి 9, (ప్రభాతవార్త) : మండల కేంద్రంలో గత రెండు రోజులుగా ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన 16వ జాతీయ స్థాయి వాలీబాల్ పోటీలు విజయవంతం అయ్యినట్లు వైస్ ఎంపీపీ రాజేష్ పటేల్ తెలిపారు. మొదటి బహుమతి రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటి, రెండో బహుమతి విజయవాడ జట్టు, మూడోవ బహుమతి మంచిర్యాల జట్లు కైవసం చేసుకున్నట్లు తెలిపారు. మొదటి బహుమతి 50వేలను మహాదేవ్పూర్కు చెందిన బోడంపాటి రవీందర్రెడ్డి (తన తండ్రి కీ॥శే॥ మధుసూదన్రెడ్డి జ్ఞాపకార్థం ఇచ్చారు.) అలాగే రెండో బహుమతి రూ. 25వేల నగదును మహబూబ్నగర్

విద్యార్థులు శ్రద్ధగా చదివి విజయం సాధించాలి

పరిగి జనవరి9,ప్రభాతవార్త :
విద్యార్థులు శ్రద్ధగా చదివి విజయం సాధించాలని ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి పేర్కొన్నారు.సోమవారం పరిగి మున్సిపల్ కేంద్రం తుంకుల గడ్డలో ఉన్న తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ బాలికల పాఠశాలలోని విద్యార్థులు ఇటీవల జిల్లా వ్యాప్తంగా జరిగిన పాటల పోటీలలో విజయం సాధించిన విద్యార్థులకు ఎమ్మెల్యే మహేష్ రెడ్డి ప్రశంసా పత్రాలు అందించారు.అదే విధంగా విద్యార్థులకు దుప్పట్లు ,బ్యాగ్‌లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...విద్యార్థులు బాగా చదవి ఉన్నత స్థాయికి ఎదగాలని మీ తల్లిదండ్రుల ఆశయాలను నేరవేర్చాలని ఎమ్మెల్యే తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్ కుమార్,ఎంపిపి కరణం అరవింద్ రావు,మార్కెట్ కమిటీ చైర్మన్ సురేందర్ కుమార్,కౌన్సిలర్ శ్రీనివాస్,పాఠశాల ప్రిన్సిపాల్, వై. సుమతి,ఉపాధ్యాయులు,తదితరులు పాల్గొన్నారు.

పిఆర్‌టియు క్యాలెండర్ ఆవిష్కరణ

పరిగి జనవరి9,ప్రభాతవార్త :
విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేసే దిశగా ఉపాధ్యాయులు అహర్నిశలు కృషి చేయాలని అలాగే ఉపాధ్యాయుల సమస్యలు సాధించే విధంగా ప్రభుత్వం ఎప్పుడు కృషి చేస్తుందని పాంబండ రామలింగేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో పిఆర్‌టియుటిఎస్ 2023 కుల్కచర్ల మండల శాఖ క్యాలెండర్ మరియు ఉపాధ్యాయుల ఐడెంటి కార్డుల ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా విచ్చేసిన పరిగి శాసన సభ్యులు కొప్పుల మహేష్ రెడ్డి అన్నారు.అదే విధంగా క్యాలెండరులు,ఐడెంటిటి కార్డుల కోసం ఆర్థిక సహాయ సహకారాలు అందించిన ఉమ్మడి రంగారెడ్డి డిసిసిబి చైర్మన్ బుయ్యని మనోహర్ రెడ్డి మాట్లాడుతూ... ఉపాధ్యాయుల సమస్యలను వీలైనంత తొందరలో పరిష్కరించే దిశగా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని చెప్పారు.ఈ కార్యక్రమంలో పిఆర్‌టి యుటిఎస్ వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు కడియాల చంద్రశేఖర్,ప్రధాన కార్యదర్శి దోమ అమర్‌నాథ్,కుల్కచర్ల మండలం ఎంపిపి సత్తెమ్మ,జడ్పిటిసి రాందాస్,మండల విద్యాధికారి హాబీబ్ అహ్మద్,వివిధ పాఠశాల ప్రధానోపాధ్యాయులు పిఆర్‌టియుటిఎస్ కుల్కచర్ల మండల శాఖ రాష్ట్ర జిల్లా మండల కార్యవర్గ సభ్యులు ,మండల శాఖ అధ్యక్షుడు గుడాల వెంకటయ్య,గౌరవాధ్యక్షులు రాఘవేందర్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి బసవ రాజు, తదితరులు పాల్గొన్నారు.

అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన

దేవరయాంజాల్‌లోని మహాలక్ష్మికాలనీలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన తూంకుంట మున్సిపల్ చైర్మన్ కె.రాజేశ్వర్‌రావు,పాల్గొన్న కమిషనర్, కౌన్సిలర్లు, మాజీ సర్పంచు తదితరులు

శామీర్‌పేట, జనవరి 9, ప్రభాతవార్త
తూంకుంట మున్సిపాల్టీ పరిధిలోని దేవరయాంజాల్ (16వ వార్డులో)ని మహాలక్ష్మి కాలనీలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు తూంకుంట మున్సిపల్ చైర్మన్ కె.రాజేశ్వర్‌రావు శంకుస్థాపన చేశారు. సోమవారం ఉదయం శామీర్‌పేట మండలంలోని తూంకుంట మున్సిపాల్టీ పరిధిలోని దేవరయాంజాల్‌లో 16వ వార్డు పరిధిలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులు 16వ వార్డు కౌన్సిలర్ ఇ.ఉమశ్రీనివాస్ తో కలిసి చైర్మన్ కె.రాజేశ్వర్‌రావు పాల్గొని భూమి పూజ చేశారు. ఈ సందర్భంగ చైర్మన్ కె.రాజేశ్వర్‌రావు, స్థానిక కౌన్సిలర్ ఇ.ఉమశ్రీనివాస్‌లు పేర్కొంటూ అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు 30లక్షల రూపాయలు మంజూరు కావటంతో పనులు చేపట్టటానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. మురికినీటి సమస్యను పరిష్కరించటానికి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులు చేపడుతున్నట్లు వారు వివరించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ జైతురామ్‌నాయక్, కౌన్సిలర్లు ఇ.ఉమశ్రీనివాస్, పి.నర్సింగ్ రావుగౌడ్, కె.నర్సింగ్‌రావు, దేవరయాంజాల్ మాజీ సర్పంచు ఇ.శ్రీనివాస్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై స్పష్టత ఇవ్వాలి

జిల్లెడు చౌదరిగూడ, జనవరి 09,(ప్రభాతవార్త):
గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కోంటున్న సమస్యలపై బీఆర్ఎస్ ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బుద్దుల జంగయ్య అన్నారు. సోమవారం జిల్లెడు చౌదరిగూడ మండల కేంద్రంలోని తహసీల్దారు కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజలకు అనేక ఇబ్బందులకు గురి చేస్తుందని అన్నారు. గ్రామాల్లో ఇళ్లు లేని పేదలకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. స్థలాలు లేని వారికి 120గజాల స్థలం కేటాయించాలని పెర్కోన్నారు. ఇళ్లు స్థలం ఉన్నవారికి రూ.5లక్షలు ఇవ్వాలని తెలిపారు. అర్హులైన వారందరికి రేషన్ కార్డులు మంజురు చేయాలని తెలిపారు. ప్రతి నెల రేషన్ బియ్యం ఆరు కిలోలు ఇచ్చేవారు ప్రస్తుత నెల మాత్రం 5కిలోలు ఎందుకు ఇస్తున్నారో తెలుపాలని ఆయన అన్నారు. ప్రభుత్వం స్పందించి ప్రజా సమస్యలను త్వరగ పరిష్కరించాలని అన్నారు. బడుల్ బెడ్‌రూమ్ ఇళ్లకు ధరకాస్తు చేసుకున్నవారందరికి ఇళ్లు మంజురు చేయాలని అన్నారు. లేని యేడల ఎర్రజెండాలు పాతి భూ అక్రమనకు దిగుతామని హెచ్చరించారు. గ్రామాల్లో ఉన్న భూములను వెంటనే సర్వే చేయించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి వెంకటేష్, సుధాకర్, మంజుల, చెన్నయ్య, బాల్‌రాజు, చిన్నయ్య, రాజు, రామలమ్మ, వెంకటమ్మ, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దారు కార్యాలయం ముందు ధర్నా చేస్తున్న సిపిఐ నాయకులు ధీక్ష నియమాలు తప్పనిసరి

పరిగిలో బిఆర్ఎస్ టికెట్ ఎవరికి ?

-బరిలో ఇద్దరు ఉద్దండులు
- పోటాపోటీగా సేవా కార్యక్రమాలు
-చోటా నాయకుల కలవరం
-ఉత్కంట రేపుతున్న పరిగి రాజకీయం

కుల్కచర్ల జనవరి 09,ప్రభాతవార్త :
పరిగిలో బిఆర్ఎస్ టికెట్ కోసం ఎవరికి వారు పోటీపడుతూ రాజకీయాల్లో ఉత్కంఠ రేపుతున్నారు.ముఖ్యంగా సిట్టింగ్ ఎమ్మెల్యే కొప్పుల మహేష్‌రెడ్డి, ఉమ్మడి రంగారెడ్డి జిల్లాల డిసిసిబి చైర్మన్ బుయ్యని మనోహర్‌రెడ్డి బరిలో నిలిచేందుకు శాయశక్తులు ఒడ్డుతున్నారు.బిఆర్ఎస్ అదినేత కేసిఆర్ సిట్టింగ్‌లకే అవకాశం అంటూఒకసారి స్టేట్‌మెంట్ ఇవ్వడంతో మహేష్‌రెడ్డికి ఊరట కలిగించే విషయం అయినా చివరి నిమిషంలో ఏం జరుగుతుందో తెలియని గందరగోళంలో ఉన్నారు.రాజకీయ ఉద్దండుడు కొప్పుల హరీశ్వర్‌రెడ్డి వారసుడిగా, సిటింగ్ ఎమ్మెల్యేగా కేసిఆర్‌కు సన్నిహితంగా ఉండటం లాబించే విషయమే అయినా.బుయ్యని మనోహర్‌రెడ్డి భవిష్యత్ సిఎంగా ఇప్పటికే ప్రకటించిన మున్సిపల్ శాఖ మంత్రి కేసిఆర్ తనయుడు తారకరామారావుకు సన్నిహితంగా మెలగటం గతంలోనే పరిగి టికెట్ ఆశించినా కేటిఆర్ భుజ్జగించడంతో డిసిసిబి చైర్మన్‌గా కొనసాగుతున్నారు.ఆర్తికంగా భలంగా ఉండటం గతంలో జరిగిన తెలంగాణ ఉప ఎన్నికలలో పార్టి గెలుపుకు తీవ్రంగా శ్రమించడం ముఖ్యంగా మునుగోడు ఉప ఎన్నికలను టిఆర్ఎస్ ప్రతిష్టాత్మకంగా తీసుకుని చావో రేవో అనేలా సాగిన ఉప ఎన్నికలో సర్వ శక్తులు ఒడ్డి రాజకీయ చాతుర్యంతో మునుగోడు ప్రజలను ఒక దగ్గర చేర్చి పార్టి విజయంలో ముఖ్య భూమిక పోశించడం ఆయనకు కలిసొచ్చే అంశం.రాజకీయ సమర్థుడుగా పేరు సంపాదించిన మనోహర్‌రెడ్డికి టికెట్ దక్కే అవకాశం లేకపోలేదు.

పోటాపోటీ సేవా కార్యక్రమాలు
గత ఎన్నికల్లోనే పరిగి టికెట్ ఆశించి భంగపడ్డ బుయ్యని మనోహర్‌రెడ్డి ఈసారి ఎలాగైనా బరిలో నిలిచేందుకు ఉవ్విళ్లూరుతున్నాడు. అందుకనుగునంగానే అధిష్టానంతో సన్నిహితంగా మెలుగుతూనే నియోజకవర్గ పరిదిలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజల అభిమానాన్ని చాటుకుంటున్నాడు.ఎమ్మెల్యే మహేష్‌రెడ్డి కూడా తక్కువ కాదంటూ కార్యకర్తలకు,ప్రజలకు అభయహస్తం అందిస్తున్నారు.

ఏది ఏమైనా పోటాపోటి సేవా కార్యక్రమాలు
ప్రజలకు లాభించే అంశమేబలాబలాలు
జడ్‌పిటిసిగా గెలుపొందిన నాటి నుండి నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండటం,విస్తృతంగా సేవా కార్యక్రమాలు నిర్వహించడం ముఖ్యంగా కేటిఆర్‌తో సన్నిహితంగా మెలగటంబిఎమ్మార్ బలం.ఎన్నికల నోటిఫికేషన్ వెలువడక ముందే తన మార్కు క్యాడర్‌ను తయారుచేసుకోవడం వారానికి నాలుగు రోజులు స్థానికంగానే ఉంటూ బిఎమ్మార్ ఫౌండేషన్ స్థాపించి నియోజకవర్గంలో ఏ చిన్న కార్యక్రమానికి ఆహ్వానించినా చిరునవ్వుతో పలకరించి సహాయం అందించడం బుయ్యని మనోహర్‌రెడ్డి బలం.ఎమ్మెల్యే మహేష్‌రెడ్డి ఇప్పటివరకు ఎలాంటి కాంట్రవర్సి లేని నేతగా అధిష్టానం దృష్టిలో ఉండటం,సుధీర్ఘకాలం పాటు ఎమ్మెల్యేగా,ఉపసభాపతిగా పదవులు నిర్వహించిన కొప్పుల హరీశ్వర్‌రెడ్డి రాజకీయ చతురత,ప్రభుత్వ పథకాల ద్వార చాలా మందికి లబ్ది చేకూర్చటం ఆయనకు లాభించే అంశాలు..ఏది ఏమైనా టికెట్ ఎవరికి ఇచ్చినా ఫరవా లేదు.ఈ ప్రయాణంలో నిరుపేదలు లబ్ది పొందుతున్నారన్నది వాస్తవం.ఈ విషయంలో ఇద్దరిపై అభిమానాన్ని చాటుకుంటూ సంతోషం వ్యక్తం చేస్తున్నారు.పరిగి టికెట్ విషయంలో బిసిలు ఎక్కువగా ఉన్న పరిగి నియోజకవర్గంలో బిసిలు ప్రాతినిధ్యం వహించలేదని ఈ సారి బిసి నేతగా టికెట్ ఆశిస్తున్న వారు లేకపోలేదు.రాబోవు రోజుల్లో మిగతా పార్టీలతో సంభందం లేకుండా బిఆర్ఎస్ టికెట్ ఎవరికిస్తారో అని ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

కెసిఆర్ కుటుంబపాలనకు చరమగీతం పాడుదాం

-బిజెపి కండువా కప్పుకున్న 30 మంది కార్యకర్తలు
-బిజెపి జిల్లా ప్రధానకార్యదర్శి ఉప్పరి రమేష్ కుమార్

పెద్దేముల్, జనవరి 9, ప్రభాతవార్త:
సిఎం కేసిఆర్ కుటుంబపాలనకు చరమగీతం పాడుదామని బిజేపి జిల్లా ప్రధానకార్యదర్శి ఉప్పరి రమేష్ కుమార్ పిలుపునిచ్చారు. మండల బిజేపి పార్టీ అధ్యక్షుడు సందీప్ కుమార్ అధ్వర్యంలో సోమవారం పెద్దేముల్ మండలం చైతన్యనగర్‌లో ఇద్దరు వార్డు మెంబర్లు సమ్మక్క, శ్రీనివాస్‌తో పాటు ఆయా పార్టీలకు చెందిన సుమారు 30 మంది కార్యకర్తలు బిజేపి తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి యు.రమేష్, జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మెన్ మురళికిష్టగౌడ్ మాట్లాడుతూ ఎన్నికల హమీలలో ఇచ్చిన వాగ్దానాలను తుంగలో తొక్కిన సిఎం కేసిఆర్ అసమర్థ పాలనకు చరమగీతం పాడాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను రాష్ట్ర ప్రభుత్వం ఇస్తుందని చెప్పడం సిగ్గుచేటని అన్నారు. పల్లె ప్రకృతి వనాలు, గ్యాస్, రేషన్, పింఛన్లు, తదితర వాటిని అమలు చేస్తున్న ప్రభుత్వం బిజేపేనని అన్నారు. పిఎం నరేంద్రమోడి నాయకత్వంలో దేశ అభివృద్ధిని చూసి ఆయా పార్టీలకు చెందిన కార్యకర్తలు బిజేపిలో స్వచ్ఛందంగా చేరుతున్నారని అన్నారు. సుస్థిర పాలన అందించడం బిజేపితోనే సాధ్యమని, సామాన్యులను నాయకులుగా చేయడమే బిజేపి లక్ష్యమని అన్నారు. రాబోయే ఎన్నికలలో తెలంగాణలో బిజేపి జెండా ఎగురవేయడం ఖాయమని ధీమా వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహీళా మోర్చా అధ్యక్షురాలు సాహో శ్రీలత, మండల ఇంచార్జ్ బంటారం భద్రేశ్వర్, ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్, యువమోర్చా వీరు శివాజీ, ఓబిసి మోర్చా మహేష్, మారుతిచారి, వెంకటేష్, అరుణ్, శ్రీనివాస్, బాబు, నరేష్, సంగీత, అనిల్, నర్సింహ, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

బిజేపి తీర్థం పుచ్చుకున్న చైతన్యనగర్ వాసులు

సంక్షేమ పథకాల అమలులో దేశంలోనే తెలంగాణా ఆదర్శం

-కళ్యాణలక్ష్మీ,షాదీముబారక్ చెక్కుల పంపిణీలో ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి

కొడంగల్,జనవరి 9ప్రభాతవార్త
దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణా రాష్ట్రంలో సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఆదర్శంగా నిలుస్తున్నాయని ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి అన్నారు.సోమవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయ సమావేశ హాలులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రభుత్వం నుంచి మంజూరైన కళ్యాణ లక్ష్మీ,షాదిముబారక్ చెక్కులను లబ్దిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు పేదింటి ఆడపిల్లల పెళ్ళిళ్ళు తల్లిదండ్రులకు భారంగా మారకూడదనే సదుద్దేశ్యంతో ఇంటికి పెద్ద కొడుకుగా పెళ్ళి అయిన అడపిల్లకు రూ.1లక్ష116 చోప్పున కళ్యాణలక్ష్మీ,షాదీముబారక్ పథకం ద్వారా అందించడం జరుగుతుందన్నారు.కేవలం కేసీఆర్ నేతృత్వంలో మాత్రమే సాధ్యపడిందన్నారు.అంతేగాక ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణాలో రైతులకు అనేక పథకాలను అందిస్తు అండగా నిలుస్తున్నారని పేర్కొన్నారు.ముఖ్యంగా వరి రైతులకు తగిన మద్దతు ధరను అందించిన నాయకుడు సీఎం కేసీఆర్ అని గుర్తు చేశారు.అంతేగాక ఏ ఒక్క రైతుకు ఇబ్బంది కలుగకుండా రైతుబంధు,రైతుభీమా తదితర అనేక కార్యక్రమాలను అమలు చేయడం జరుగుతుందన్నారు.అనంతరం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 67 మంది లబ్ధిదారులకు ఒక్కొక్కరికి రూ.1,0116 చోప్పున రూ.67,07,772 కళ్యాణలక్ష్మీ,షాదీముబారక్ చెక్కులను అందజేశారు.కార్యక్రమంలో ఎంపీపీ ముద్దప్ప దేశ్‌ముఖ్,మున్సిపల్ వైస్ చెర్మేన్ ఉషారాజేందర్,మున్సిపల్ కౌన్సిలర్ మధుసుదన్‌యాదవ్,సర్పంచ్‌లు సయ్యద్ అంజద్,టీ.అనిత పకీరప్ప,గోవిందు, డిప్యూటీ తహశీల్దార్ సురేష్‌కుమార్‌లతో పాటు టీఆర్ఎస్ నాయకులు గోడల రాంరెడ్డి,రమేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మీ చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి

క్రీడలతోనే మానసిక ఉల్లాసం : ఆర్డీవో వేణు మాధవరావు

మొయినాబాద్, జనవరి 09, ప్రభాతవార్త :
క్రీడలతోనే మానసిక ఉల్లాసం, శారీరకదారుఢ్యాన్ని పెంపోందిస్తాయని ఆర్డీవో వేణు మాధవరావు అన్నారు. ఏఐఎస్ఎఫ్, ఎఐవైఎఫ్ సంఘాలు సంయుక్తంగా నిర్వహిస్తున్న భగత్‌సింగ్ జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తుండగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిలుగా ఆర్డీవో వేనుమాధవరావు హజరై మొయినాబాద్ మండల పరిధిలోని ఎన్కేపల్లి గ్రామ రెవెన్యులో న్యూమేడేస్ మరియు వన్ ఛాంపియన్, మరియు నాలుగు మైదానాలలో క్రీకెట్ పోటీలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...యువత క్రీడల పట్ల ఆసక్తిని పెంచుకోని మంచి ప్రదర్శనను నైపుణ్యాన్ని ప్రదర్శించే విధంగా ప్రయత్నాలు చేస్తుండాలని యువతకు పిలుపునిచ్చారు, నేడు యువత చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా నిత్యం ఎక్ససైజ్‌లు చేస్తు శారీరక మానసికంగా ఎదుగాలన్నారు, యువత క్రీడలు ఆడటం అలవర్చుకుంటే మత్తు నుండి బయటికి వస్తారని, మానసికంగా ఎదిగితే మత్తు జోలికి వెల్లరని అన్నారు. భగత్‌సింగ్ మరియు సంయుక్త సంఘాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రీకెట్ టోర్నమెంట్‌కు మొత్తం 16 జట్లు పాల్గోన్నాయి, నాకౌట్ పద్దతిలో మ్యాచులు ఉంటాయని నిర్వాహకులు తెలిపారు, ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు కానుగంటి పర్వతాలు, జిల్లా కార్యవర్గ సభ్యులు కె. రామస్వామి, ప్రభులింగం, టి. రామకృష్ణ ఏఐవైఫ్, జిల్లా ప్రధానకార్యదర్శి ఎం.కిషోర్, జిల్లా సమితి సభ్యులు కె. యందు యాదవ్, ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జావ క్రాంతి కుమార్, జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్‌చారి, సిపిఐ మొయినాబాద్ మండల కార్యదర్శి కె. శ్రీనివాస్, చేవెళ్ల మండల కార్యదర్శి సత్తిరెడ్డి, ఎఐటియూసి జిల్లా కార్యదర్శి ఓట్ల సత్యనారాయణ, సుధాకర్ గౌడ్, నర్రగిరి సునీల్ రాజు, తదితరులు పాల్గోన్నారు,

బిఆర్ఎస్ వల్లే గ్రామాల అభివృద్ధి

-ఎమ్మెల్యే మహేష్‌రెడ్డి ,డిసిసిబి చైర్మన్ బుయ్యని మనోహర్‌రెడ్డి

కుల్కచర్ల జనవరి 09,ప్రభాతవార్త
బిఆర్ఎస్ అధినేత కేసిఆర్ వల్లే గ్రామాల అభివృద్ధి సాధ్యమని పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేష్‌రెడ్డి,డిసిసిబి చైర్మన్ బుయ్యని మనోహర్‌రెడ్డి అన్నారు. సోమవారం కుల్కచర్ల మండల కేంద్రంలోని మార్కెట్ యార్డ్‌లో మండల అధ్యక్షుడు శేరి రాంరెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన బిఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో వారు ముఖ్యఅతిథులుగా హజరై మాట్లాడుతూ తెలంగాణలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశం మొత్తంలో ఎక్కడా లేవని ప్రజా సంక్షేమం దృష్టిలో ఉంచుకుని కెసిఆర్ పరిపాలన సాగిస్తున్నారని అన్నారు.రాబోవు అసెంబ్లి ఎన్నికలలో కార్యకర్తలు,నాయకులు క్రియాశీలకంగా పనిచేయాలని ఇతర పార్టీలకు అవకాశం ఇవ్వకుండా కలిసికట్టుగా పనిచేసి బిఆర్ఎస్ పార్టి అభ్యర్థిని అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు.కుల్కచర్ల మండల పరిదిలో ఉన్న అన్ని గ్రామ పంచాయతీల సర్పంచులు,ఎంపిటిసిలు,నాయకులు చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరిస్తూ చేయాల్సిన పనులను,స్థానిక సమస్యలు తెలుసుకుని తమ దృష్టికి తీసుకురావాలని కార్యకర్తలకు వారు సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి సత్యహరిశ్చంద్ర,జడ్‌పిటిసి రాందాస్ నాయక్,మార్కెట్‌కమిటి చైర్మన్ బృంగి హరి కృష్ణ,రైతుబందు మండల అధ్యక్షుడు కెబి రాజు,టిఆర్ఎస్ ముఖ్య నాయకులు,వివిధ గ్రామాల సర్పంచులు,ఎంపిటిసిలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

సర్పంచుల నిధులు - విధులు

మహేశ్వరం, జనవరి 9, (ప్రభాతవార్త) :
సర్పంచులకు పూర్తిస్థాయి అధికారాలు కల్పించాలని, పంచాయతీ రాజ్, వ్యవస్థను బలోపేతం చేయాలని డిమాండ్‌చేస్తూ సర్పంచుల హక్కుల కోసం ఉద్యమ బాట పట్టిన కాంగ్రెస్ పార్టీ గ్రామ పంచాయతీలకు సకాలంలో నిధులు కేటాయించాలని గ్రామ సర్పంచులకు పూర్తి అధికారులు ఇచ్చి, పంచాయతీ రాజ్ వ్యవస్థను బలోపేతం చేయాలని ఇంద్రా పార్క్ దగ్గర సోమవారం ఉదయం 10 గంటలకు నిర్వహించిన ధర్నా కార్యక్రమానికి అనుమతి ఉన్న దర్నాకు వెళ్లకుండా ముందస్తుగా అరెస్టు చేయడం జరిగింది. వారికి మద్దతుగా మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు దేప భాస్కర్‌రెడ్డి నోటీసు తీసుకొని చూపించడంతో వారిని విడుదల చేయడం జరిగింది. అరెస్టు అయిన వారిలో మహేశ్వరం నియోజకవర్గం, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాకి ఈశ్వర్‌ముదిరాజ్, తుక్కుగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జమ్మపన్న యాదవ్, మహేశ్వరం నియోజకవర్గం ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ నందిగామ నరసింహా, రంగారెడ్డి జిల్లా చేనేత విభాగం అధ్యఓఉడు మన్న రవి, తుక్కుగూడ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ యాదయ్య, వెంకటేష్‌యాదవ్, గ్రామ శాఖ అధ్యక్షుడు అల్లే కుమార్, తిరుపతయ్య, ఒగ్గు శ్రీకాంత్, దశరథ్‌నాయక్, మహేశ్వరం నియోజకవర్గం మైనార్టీ సెల్ ప్రెసిడెంట్ యూసుఫ్ ఖాద్రీ, చేంపంగి ప్రవీణ్, ఏపురి నర్సింహా, లాజర్, అల్లే భిక్షపతి, సంగారెడ్డి, డి.యాదగిరి, ఎస్.చంద్రయ్య, కె.సురేష్, శివ, కాంగ్రెస్‌పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ధర్నా చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

బిసి సంక్షేమ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

తాండూరు టౌన్ జనవరి9,ప్రభాతవార్త :
తాండూర్ పట్టణంలో బిసి సంక్షేమ సంఘం ఆఫీస్ పోస్టర్ క్యాలెండర్‌ను ముఖ్యఅతిథిగా రాష్ట్ర బిసి కార్యవర్గ సభ్యులు సయ్యద్ శుక్కుర్ హాజరై ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...బిసి సంక్షేమ సంఘం పోస్టర్ విడుల చేయడం ఆనందంగా ఉందని ఆజతీయ కార్యవర్గ సభ్యులు కందుకూరి రాజ్ కుమార్ ఏ కార్యక్రమం తలపెట్టిన ముందుండి అన్నిట్లోనూ పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేస్తామని ఆయన వ్యాఖ్యనించారు.బిసి సంఘం సోషల్ మీడియా ఇన్‌చార్జీ బసవరాజ్ మాట్లాడుతూ... ఫిబ్రవరి మొదటి వారంలో కల్లా బిసి డైరీ అనే శీర్షికతో తాండూరులో ఎన్నడూ లేని విధంగా బిసి డైరీని ఆజతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య జాతీయ బిసి సంఘం కార్యవర్గ సభ్యులు కందుకూరి రాజ్ కుమార్ నేతృత్వంలో బిసి డైరీని ఆవిష్కరించబోతున్నట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో యువ నాయకులు జుంటుపల్లి వెంకట్, జిల్లా నాయకులు గడ్డం వెంకటేష్ ,తాండూరు మండల అధ్యక్షుడు బసంత్ కుమార్,బిసి యువ నాయకులు రాము ముదిరాజ్,శివ సుబ్బారావు, మల్లేష్, మహాదేవ్,మతిన్,సయ్యద్,సురేందర్,తదితరులు పాల్గొన్నారు.

బడిబయటి పిల్లల సర్వే నిర్వహించిన సిఆర్‌పి

.ఉపాధ్యాయులతో కలిసి సర్వే నిర్వహిస్తున్న సిఆర్‌పి

**బొంరాస్‌పేట్,జనవరి9,ప్రభాతవార్త ఃఃః